# అపస్వరం? ★

గంటి వెంకట రమణ

"జానేవాలో జరాముడ్‌కే దేఖో ముఝే" సులోచన పాడుతోంది. వున్నట్టుండి హాలు దద్దరిల్లేట్టు నవ్వు వినిపించింది. అటుచూసి నిర్ఘాంతపో యింది. నవ్వుతున్నది ఆడ జనాభా. సులోచన పాట ఆపుచేయలేదు ఒక విధంగా చెప్పాలంటే ఆమె కంఠంలో సెలయేటి గలగలలూ, గులకరాళ్ల ధ్వనులూ, గండుకోయిలల మాధుర్యం అంతా కలగా పులగంగా తయారై విని పిస్తుంది.

"రఫీ పాట ఆడది పాడటం యేమిటో!" ఆధునికంగా అలంకరించు కున్న అందమైన అమ్మాయి రిమార్కు చేసింది. సులోచన చెవులకి తుప్పుపట్ట లేదు సరికదా కనీసం అదోరకం చెవుడు కూడాలేదు. కొంతమంది అనేవారు అవి దవి పాము చెవులని.

కంఠంలో పాట సాగిసాగి చివరికి ఆగిపోయింది. మెట్లమీదుగా నడిచి క్రిందికి వచ్చేసింది. గేటుదగ్గర హాజ రుగా నిలుచున్న శ్యామసుందరి దగ్గరగా వచ్చి సులోచనచేతులు అందుకుని 'క్షమించు సులో వాళ్ళేదో కూశారు నువ్వు మనసులో వుంచుకోకు అంది. జవాబుగా నవ్వేసింది సులోచన మొహం మీద అనేకరకాల భావాలు స్పష్టంగా కనిపిస్తూంటే వాటిని చదువుకుని సిగ్గు పడింది శ్యామసుందరి. 'వాళ్లు ఈతరం వారు. చూచాయగా అలంకరణలో వున్నంత ప్రాముఖ్యతని సభ్యతలో వుంచుకుంటే సంఘం చాలా బాగుపడేది కదూ!'


దానికీ జవాబు యివ్వలేదు సులోచన 'నీకు కోపం వచ్చినట్టుందికదూ!' శ్యామసుందరి కళ్లు నీలిమేఘాలని ఆక్ర మించుకున్నాయి.

గద్దలు గద్దలుగా గొంతులో పేరుకు పోతున్న బాధని బలవంతంగా దిగమిం గింది. "లేదు. అదేంలేదు. వస్తాను," సెలవు తీసుకుని బయటపడింది. దార్లో సులోచన మెదడు రకరకాల ఆలోచనల మధ్య కొట్టుమిట్లాడుతూ సులోచనచేత బలవంతంగా అడుగులు ముందుకు వేయిస్తోంది.

"దానిమొహం అది కథరాయడం, దాన్ని అచ్చులో మనం చూడడం.... మహామహావాళ్ళే వోడిపోయి తలలు వంచేసుకుంటూవుంటే తగుదునమ్మా అని యిది తలెత్తుకుని తిరగడం....వాహ్."

'ఆశలావు పీకసన్నం అంటే ఇలాగే వుంటుందనుకో. అదిచదివింది స్కూలు ఫైనలు పాపం డాక్టర్నో. యింజ నీర్నో చేసుకోవాలనుకుంటోందిట....' మరోగొంతు.

'ఆఁ అవునుసుమా నేనూ విన్నాను ఆ సంగతి. అందం చూశావుగా. ఐశ్వర్యం చెప్పనేఅక్కరలేదు,'




సులోచన ఆలోచనలు కొద్దిగా ఆగి కుదుపుతూ తట్టి లేపాయి. సులోచన అదిరిపడింది. 'అవును వాళ్లెవరో అన్నారని బాధపడడం దేనికి? పుట్టికెక్కలేనిది స్వర్గానికి ఎక్కాలని బాధపడటం తెలిసి తెలిసీ యెంత అవివేకం?'

"చూడు సులోచనా! ఆశలు అందరికీ వుంటాయి. పోతే కొందరు అంత సునిబట్టీ, స్థాయిని బట్టీ కోరుకుంటారు నీ కోరికలు చాలా చిత్రంగా వున్నాయి. ఇవి నీకు అందుబాటులో లేనివి. నేను అతిశయంగా అంటున్నానని అనుకోకు.

యిన్ని యిళ్లూ. యింత ఆస్థీ, చదువూ. అందం అన్నీవున్నాయి నాకు. కానీ నాకే నేను కోరుకునేవి దొరకవు అనే బెంగ వొకొక్కసారి అనిపిస్తుంది. అందుకే నేను అటువంటివాటి జోలికి పోను జీవితంతో రాజీపడటం నా డ్యూటీ"

"నువ్వు నా ప్రాణ స్నేహితురాలివి వాళ్ళందరూ అనుకుంటూవుంటే వినడానికి బాధగా వుంది. నీ కోరికలని వాళ్ళు కొట్టిపారేస్తున్నారని కాదు, సమాజంలో పెద్దమనుష్యుల బురఖాని చూస్తుంటే చిత్రం అనిపిస్తోంది. నిన్ను అనేవాళ్ళు పైకి తమ కోరికలిని చెప్పుకోరు. మనసులో వాటిని దాచుకుని నీలాంటి అమాయకుల్ని రచ్చకీడ్చేయడం ఆదోరకం హాబీ.

'ధనవంతురాలిగా నీకు ఎలాటి సహాయం చేయలేకపోతున్నాననే బాధ చెప్పుకోవడంవల్ల ప్రయోజనం లేదు. నాకే అనిపిస్తోంది 'డాక్టర్ని అయివుండీ అతన్ని చేసుకోవడం యెంత కష్టమో'

అని. శ్యామసుందరి ఆప్యాయంగా చూసి సులోచన తలమీద చేయివేసి మౌనంగా వుండిపోయింది.

సులోచన కళ్ళు మిలమిల్లాడుతు న్నాయి. 'నన్ను భగవంతుడు అలా పుట్టించాడు ఆకుకి అందకుండా, పోకకి పొందకుండా ప్రవాహంలో కొట్టుకు పోతున్నాను. నా కోరికలు తీరాలి. వాటిని అనుభవించలేని నేను ప్రతి యేం లాభం? చూడు శ్యామలా! యీ తలని కాచిగూడా పట్టాలమీద అర్థరాత్రి పెట్టేస్తే నష్టం యేమీ వుండదు ఆదో రకం ఆత్మ తృప్తి.

"జీవితం నాతో రాజీపడనప్పుడు నేను దానితో రాజీపడటం అసంభవం. నేను చచ్చిపోతే నా మనసు ఆనంది స్తుంది! సులోచనా నీ కోరికలు తీరక పోయినా వాటిని పొందలేదనే బాధ లేకుండా పోతున్నావు" అంటుంది. శ్యామసుందరితో మాట్లాడుతూంటే కన్నీరు ప్రవాహంలా వురకలువేస్తూ చెంపలమీదుగా పడి మెదడుని వూరట పరుస్తున్నాయి.

"పిచ్చిదానివి నువ్వు. అంతయెత్తుకు యెక్కినపుడు అక్కడే జండా పాతాలని ప్రయత్నంచేయి. సగందూరం యెక్కి పక్కనేవున్న కందకంలో పడిపోతా నంటే పగలబడి నవ్వుతారు అంతా."

"సంగీతం నేర్చుకో. సాహిత్యానికి కృషిచేయి. నిన్నుచూసి నవ్వినవాళ్ళే నీ దగ్గరికివచ్చి జోహారు అర్పిస్తారు. నీ కంఠంమీద నీకున్న నమ్మకంకన్నా నాకు యెక్కువ నమ్మకంవుంది. నీ కోరిక తీరుతుంది.

"ఆరోజుల్లో కథలు వాపసు వచ్చా యని కళ్ళు కుళ్ళు యేడ్చేదానివి. నీకథలకి బాపుబొమ్మ వేయాలని ఆశపడేదానివి. అది విని మన ఫ్రెండ్స్ వెటకారం చేసేవాళ్ళు. ఏమైంది చివరికి? నీకథ పడటంకాదు ప్రైజు అందుకుంది."

సులోచన విరాగినిలా నవ్వింది. 'అది ఒకరకం అదృష్టం. లాటరీలాంటిదది.'

'అదెలా? అందరూ రాయలేరు, ప్రైజులు అందుకోనూలేరు. పి. బి. శ్రీని వాస్‌తో పాడటంకూడా భగవంతుడి దయ వల్ల నెరవేరకపోతుందంటావా' శ్యామ సుందరి స్నేహితురాలిని ప్రోత్సాహం చేస్తూ సంబరపడుతోంది.

పిచ్చిగా నవ్వింది సులోచన. 'గొంతెమ్మ కోరికే నిజంగా నాది. అది యెంత అసాధ్యమో నాకు తెలుసును. కానీ ఏదో ఆశ! తల అడ్డంగాతిప్పుతూ' నాకు నమ్మకంలేదు! మనిషిగా పుట్టడం మొదటి తప్పు. ఇంత బీదకుటుంబంలో పెరగడం రెండో తప్పు. ఆశలు పెంచు కోవడం మూడో తప్పు. యిలా జాబితా తయారుచేసుకుంటూపోతే యీ తప్పులకి లెఖ్కాపత్రం లేదు.

శ్యామసుందరి అంది. అన్నయ్యకి చాలా 'యిన్ఫ్లుయెన్సు' వుంది. నేను కనుక్కుంటాను!

సులోచన ఉడుపడింది. నా కోరిక విని అతనుకూడా నవ్వితే సిగ్గుతో నాతల వాలిగిపోతుంది.'

"ఎవరూ? అన్నయ్యా! శ్యామ సుందరి చటుక్కున అంది.

"వుహుం శ్రీహరిసంగీతికాదు...."

"ఓహో శ్రీనివాస్ పి. బి. సంగతా?"

ఎదురుగా లారీ హారన్ చెవుల్లోదూరి రొదచేస్తుంటే పేవ్ మెంట్ మీదికి మళ్ళింది సులోచన. చాల దూరం అలో చనలమధ్య సునాయాసంగా నడిచి వచ్చింది యింట్లోకి అడుగుపెట్టి మంచం మీద వాలిపోయి 'హమ్మయ్య' అనుకుంది అప్రయత్నంగా.

"డాక్టరూ, యింజనీరూ....ప్చ్.... ముద్దం, ప్రపంచం లక్షల గొంతుల్లో చించుకుని మాట్లాడుతోంది. 'నేను-నేను' సులోచన తలపట్టుకుంది భారంగా. తలంతా యేదో కాన్సర్‌లాంటి పురుగు ఆక్రమించి దొలిచేస్తుందా అనిపిస్తుంది. ఎన్నిసార్లు విదిలించినా లాభం లేక పోతోంది.

• • •

శ్యామసుందరి కార్లోంచి దిగింది. కారు చాలా నిశ్శబ్దంగా ఆపి లోపలికి అడుగు వేసింది కిటికీ వూచల్ని పట్టుకుని అందులోంచి శూన్యంలోకిచూస్తూ యేదో పాట పాడుతోంది. పాట తరంగాలు తరంగాలుగా వచ్చి చెవుల్లోకిదూరి శ్యామసుందరిని గుమ్మంలోనే అపుజేసేసింది. 'నా....ప్రాణనాథా.... అం....' శ్యామసుందరి ప్రతిమ అయిపోయింది. అప్రయత్నంగా చెవులదగ్గరికి వెళ్ళి ఆగిపోయాయి చేతులు. పాట ఆగిపోయింది.

"ఇంట్లో చెప్పాను సులో. అందరూ వొప్పుకున్నారు. అంతస్థు కాదట అంతరంగం ముఖ్యమట అమ్మ అన్నది. అమ్మ యెంత...." జీవితాన్ని సుఖంగా సంతోషంగా గడిపేమూలనే డాక్టరు శ్రీహరి మరీచనువుగా సులోచనభుజాలు పట్టుకుని యిటు తిప్పి శ్యామసుంద కన్నా యెక్కువగా పాషాణంలా అయిపోయి నోట్లోంచి వచ్చేమాటల్ని కట్టేశాడు. సులోచన గొంతులో పాట అపస్వరం పలుకుతూంటే అపుజేసి కిటికీ వూచలకి ఆనుకుని కుళ్ళికుళ్ళి యేడుస్తోంది. గొంతులోపడ్డ గుండలు మోహన పేరుకుని సులోచన అందాన్ని కడిగేశాయి. అదృష్టానికి అడ్డంగా గీతగీశాయి. 'శ్యామూ నేనెలాంచ వనూ చావాలన్నా ధైర్యం లేకుండా పోయింది నాకు' శ్యామసుందరి కంటికొనుకుల్లో ముత్యంలా నీటిబిందువు నిలిచింది. శ్రీహరి చేయి వదిలేశాడో....యేమో....బహుశా వదిలేశాడనుకుంటాను. ★


## జయశ్రీ చందాదార్లకు చక్కని అవకాశం

జూన్ 1 వ తేదీలోపుగా రు 16/-లు. పంపితే 2 సం॥ వరకు ప్రత్యేక సంచికలతోసహా పోస్టులో మీ ఇంటికి మా ఖర్చుతో పంపగలం. అలాగే 9/-లు పంపితే చాలు ప్రత్యేక సంచికలతోసహా 1 సం॥ పాటు మీ గృహానికి చేరుతుంది. అయిదు రూపాయిలు పంపితేనే చాలు ఆరు మాసాలవరకు మీకు జయశ్రీ ప్రతినెలా వస్తుంది.కావున చందాదార్లు ఈ సదవకాశాన్ని సద్వినియోగంచేసుకోగలరని ఆశిస్తూ ఈ చక్కని అవకాశంకలిగించాం.

వివరాలకు : సర్క్యులేషన్ మేనేజర్

ఫోన్లు : ఎడిటర్ : 7030

మేనేజర్ : 4843

జయశ్రీ

సచిత్ర మాస పత్రిక విజయవాడ-2.